# రైతులను ఆదుకోండి అన్నందుకు బస్ డ్రైవర్‌పై సస్పెన్షన్ అన్యాయం

**డ్రైవర్‌ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి లేకపోతే ఆందోళనలు తీవ్రం చేస్తాం**

**అని హెచ్చరించిన కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్**



**కరీంనగర్ టౌన్ మే 26(పిసిడబ్ల్యూ న్యూస్):** రైతులను ఆదుకోవాలని కోరినందుకు ఓ బస్ డ్రైవర్‌ను సస్పెండ్ చేయడం దారుణమని కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రజల సమస్యలపై స్పందించిన ఉద్యోగిపై చర్యలు తీసుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. రైతుల కష్టాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిన డ్రైవర్‌పై కక్ష సాధింపు చర్యగా సస్పెన్షన్ విధించారని ఆరోపించారు. వెంటనే సస్పెన్షన్ ఎత్తివేసి సంబంధిత డ్రైవర్‌ను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే ప్రజా సంఘాలు, రైతు సంఘాలతో కలిసి ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రైతుల పక్షాన మాట్లాడిన వారిని అణగదొక్కే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని విమర్శించారు.

# పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై ఎడ్ల బండిపై నిరసన తెలిపిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి





**కరీంనగర్ టౌన్ మే 26 (పీసీడబ్ల్యూ న్యూస్):** రోజురోజుకు పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలకు నిరసనగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఎడ్ల బండిపై తన ఇంటి నుండి సుడా కార్యాలయానికి చేరుకొని వినూత్న రీతిలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజలపై భారం మోపడం సిగ్గుచేటని మండిపడ్డారు. పెట్రోల్, డీజిల్ ధరలను ఒక్కసారిగా కాకుండా "స్లో పాయిజన్" ఇచ్చినట్టుగా రోజుకొకింత పెంచుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించా రు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మరిచిపోయి, మాటలతో మభ్యపెట్టి ప్రజలను మోసం చేస్తోందని మోడీ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పెరుగుతున్న ఇంధన ధరల ప్రభావంతో నిత్యావసర వస్తువుల ధరలు కూడా ఆకాశాన్నంటుతున్నాయని, దీంతో మధ్యతరగతి, పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని తెలిపారు. వెంటనే పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేసిన ఆయన, లేనిపక్షంలో ప్రజలతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# నియోజక వర్గం రైతులకు శుభవార్త





**కల్లూరు, మే 26 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఉద్యాన పంటలైనా మిరప తోటలు , మొక్కజొన్న కూరగాయలు, మామిడి, నిమ్మ,జామ, పామాయిల్‌లి పంటలు వేసే రైతులకు బిందు, తుంపర్ల సేద్యం పథకం ద్వారా రైతులకు డ్రిప్ పరికరాలు సబ్సీడీ పద్ధతి లో మంజూరు చెయ్యడం జరుగుతుంది అని ఉద్యానవన శాఖ అధికారి నగేష్ అన్నారు. మెరక పంటలు వేసే రైతులు నీటి వసతి అనగా పొలం లో బోర్ లేదా బావి ఉండి కరెంట్ కలెక్సన్ కలిగి, భూమి కి పట్టాదారు పాస్ పుస్తకం కలిగిన రైతులు అర్హులు అని తెలిపారు. రైతులు పైన తెలిపిన పంటలకు దరఖాస్తు చేసుకోవడానికి బిందు సేద్యం ఫీల్డ్ ఆఫీసర్ టి సుమన్ 7893777631ను సంప్రదించగలరని కోరారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలి: మహేష్ కుమార్ గౌడ్

**అంబర్ పేట మే 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు.టిపిసిసి ప్రధాన కార్యదర్శి నాగభూషణం,కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తొలుపునూరి కృష్ణ గౌడ్ మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు.ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. రాబోయే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని ప్రతి కార్యకర్త సమన్వయంతో పార్టీ ఇచ్చిన ప్రతీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా అన్నారు.



# గంగాధర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా మంత్రి మహేందర్

**• అభివృద్ధికి చిరునామా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**గంగాధర మే 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లాచొప్పదండి నియోజకవర్గం లో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రచారం చేస్తాం.ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో గంగాధర మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతానికి పనిచేస్తాం.గంగాధర మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా మంత్రి మహేందర్ నియామకం అయ్యారు. గంగాధర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నియామకమైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గం లో అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నిలుస్తారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో గంగాధర మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రచారం చేస్తామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంత్రి మహేందర్ అన్నారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు మహేందర్ కృతజ్ఞతలు తెలిపారు.

# సీరత్ ఇబ్రాహీం(అలైహిస్సలాం) , మక్తబ్‌ల ప్రాముఖ్యతపై ఘన సభ





**కరీంనగర్ టౌన్ మే 26(పీసీడబ్ల్యూ న్యూస్):** కాశ్మీర్‌గడ్డలోని మక్తబ్ ఫైజ్ ఆకిల్ ఆధ్వర్యంలో "సీరత్ హజ్రత్ ఇబ్రాహీం(అలైహిస్సలాం) మరియు మక్తబ్‌ల ప్రాముఖ్యత" అంశంపై ఘన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మౌలానా హుసాముద్దీన్ సానీ జాఫర్ పాషా అధ్యక్షత వహించగా, మౌలానా సయ్యద్ అహ్మద్ వమీద్ నద్వీ, మౌలానా ఉమర్ ఫారూక్ ఖాస్మీ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. మౌలానా సయ్యద్ అహ్మద్ వమీద్ నద్వీ మాట్లాడుతూ హజ్రత్ ఇబ్రాహీం(అలైహిస్సలాం) జీవితం విశ్వాసం, సహనం, త్యాగం మరియు అల్లాహ్ ఆజ్ఞలకు సంపూర్ణ విధేయతకు గొప్ప ఆదర్శమని పేర్కొన్నారు. నేటి కలుషిత పరిస్థితుల్లో యువత సీరత్ ఇబ్రాహీంను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.మౌలానా ఉమర్ ఫారూక్ ఖాస్మీ మాట్లాడుతూ కొత్త తరాన్ని దిన్‌కు దగ్గర చేయడంలో మక్తబ్‌లు కీలక పాత్ర పోషిస్తున్నాయని, పిల్లలకు చిన్నప్పటి నుంచే దినీ విద్య అందించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. అధ్యక్ష ప్రసంగంలో మౌలానా హుసాముద్దీన్ సానీ జాఫర్ పాషా మాట్లాడుతూ ఇస్లాంలో సలాం ఎంతో ప్రాముఖ్యత కలిగినదని, మంచి మాటలు మాట్లాడటం మరియు నాలుకను అదుపులో ఉంచుకోవడం ద్వారా అనేక పాపాల నుండి దూరంగా ఉండవచ్చని తెలిపారు. అలాగే కుర్బానీ అనేది కేవలం జంతువు బలి మాత్రమే కాకుండా, అల్లాహ్ ఆజ్ఞల ముందు తన కోరికలను త్యాగం చేయడమని వివరించారు. ఈ కార్యక్రమంలో సమ్మర్ క్లాసుల విద్యార్థులు విద్యా ప్రదర్శనలు నిర్వహించగా, ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. సభకు పెద్ద సంఖ్యలో ఉలేమాలు, హాఫిజ్‌లు మరియు ప్రజలు హాజరయ్యారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు సమాజం ముందుకు రావాలి: కార్పొరేటర్ మాసం గణేష్





**కరీంనగర్ టౌన్ మే 26(పీసీడబ్ల్యూ న్యూస్):** బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని 39వ డివిజన్ కార్పొరేటర్ మాసం గణేష్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం నిర్వహించిన "బాల్య వివాహ రహిత తెలంగాణ" అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాసం గణేష్ మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల ఆడపిల్లల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. చిన్న వయసులో తీసుకునే తప్పు నిర్ణయాలు జీవితాలను నాశనం చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. యువత మంచి లక్ష్యాలను ఏర్పరచుకుని వాటి సాధన కోసం కృషి చేయాలని సూచించారు. 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ సభ్యుడు సాయి కిరణ్ గౌడ్ మాట్లాడుతూ చిన్నారుల సమస్యలు, బాల్య వివాహాల వంటి ఘటనలను 1098 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అరుణ మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ చంద్రహాస్, బీసీ సతీష్, స్వప్న, అంగన్‌వాడీ టీచర్లు, ఆర్‌పీలు, మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం 39వ డివిజన్ పరిధిలోని భారతరత్న, శ్రీనిధి, మహాత్మ మహిళా సంఘాల సభ్యులకు కార్పొరేటర్ మాసం గణేష్ ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీవో సునీత, ఆర్‌పీ మానుకోట సునీత, రమ, రాధ, లక్ష్మీ శారద తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియలో లోపాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వినతి



**కరీంనగర్ టౌన్ మే 25(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ మ్యాపింగ్ వ్యాయామం మరియు ఓటర్ సదుపాయాల ప్రక్రియలో గుర్తించిన పలు సాంకేతిక, విధానపరమైన లోపాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి ప్రతినిధి బృందం వినతి పత్రం సమర్పించింది. ఆది దునియా చాయ్ ప్యాలెస్ ఆధ్వర్యంలో బృంద సభ్యులు, గ్రామీణ స్థాయి వాలంటీర్లతో కలిసి హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ సి. సుదర్శన్ రెడ్డి, ఐఏఎస్‌ను కలిసి సమస్యలను వివరించారు. వోటర్లకు, బీఎల్‌ఓలకు ఇబ్బందులు కలిగిస్తున్న పలు అంశాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ముఖ్యంగా తప్పుదారి పట్టించే మ్యాపింగ్, సవరణలలో లోపాలు, బీఎల్‌ఓ యాప్‌లో సాంకేతిక సమస్యలు, ఫామ్–6,ఫామ్–8 దరఖాస్తుల పరిశీలన లో ఏర్పడుతున్న ఇబ్బందులపై చర్చించినట్లు పేర్కొన్నారు. అధికారులు సమస్యలను ఓపికగా విన్నారని, పరిష్కార దిశగా సానుకూలంగా స్పందించినట్లు ప్రతినిధి బృందం వెల్లడించింది.

# కౌన్సిలర్ స్వాతిని పరామర్శించిన చైర్మన్

**- స్వగృహంలో మర్యాద పూర్వక భేటీ**



**కల్లూరు, మే 26 (పీసీడబ్ల్యూ న్యూస్):** కల్లూరు మున్సిపల్ 1వ వార్డు కౌన్సిలర్ జిల్లెల్ల స్వాతి భాస్కర్ రెడ్డి ను వారి నివాసంలో కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ మర్యాదపూర్వకంగా పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్యం గూర్చి పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలు మరియు వార్డు అభివృద్ధి అంశాలపై చర్చించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు మాధవరావు, ఉబ్బన రాంబాబు, యాస నాగమణి శ్రీకాంత్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు ధరావత్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ సంగీత బదిలీ



**హైదరాబాద్, మే 26(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇండియన్ బ్యాంక్ బర్కత్ పుర బ్రాంచ్ చీఫ్ మేనేజర్ గా దాదాపు రెండున్నర సంవత్సరాలుగా పనిచేసి బ్యాంక్ అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేసిన జె.సంగీత న్యూ నల్లకుంట బ్రాంచ్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బర్కత్ పుర బ్రాంచ్ లో నూతనంగా చీఫ్ మేనేజర్ గా బాధ్యతలు చేపట్టిన ఎం. అశోక్ కుమార్ కు స్వాగతం పలికారు. జె.సంగీతకు బ్యాంకు ఉద్యోగులు, సిబ్బంది, బ్యాంక్ వినియోగదారులు ఘనంగా విడ్కోలు పలికారు. సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ సికింద్రాబాద్ జోన్ వర్కింగ్ ప్రెసిడెంట్, బ్యాంక్ సీనియర్ కస్టమర్ ఎన్. శరత్ శ్యామ్ ఆధ్వర్యంలో జె.సంగీతకు పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. బ్యాంక్ అభివృద్ధి కోసం అమె అందించిన సేవలను పలువురు ఈ సందర్భంగా కొనియాడారు. కార్యక్రమంలో ఎ.సందీప్, పి.చైతన్య, పి.అభిలాష్, బి.స్వాతి, టి.రెడ్డప్ప రెడ్డి, ఎన్. కోటేశ్వర్ రెడ్డి, ఎన్. శరత్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో వృద్ధురాలు మృతి



**తల్లాడ, మే 26 (పిసిడబ్ల్యూ న్యూస్) :** వడదెబ్బతో వృద్ధురాలు మృతి చెందిన ఘటన నారాయణపురంలో చోటుచేసుకుంది. తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని నారాయణపురం ఎస్సీ కాలనీకి చెందిన దాసరి గంగమ్మ (60)సం" వడదెబ్బకు మృతి చెందారు. గత నాలుగు రోజులుగా విపరీతమైన వడగాలులు వీచటంతో వడదెబ్బతో అస్వస్థతకు గురై మృతి చెందిందని కుటుంబ సభ్యులు తెలిపారు.

